అధికారుల రాకతో... ఊట నీటి కష్టాలు తీరేనా..?

విశాలాంధ్ర-జీకే విధి : ఎన్నో ఏళ్లుగా ఊట నీరు ఆధారం ఆ నీటిలోనే బట్టలు ఉతుకుతున్నాం ఆ నీటినే తాగుతున్నాం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాకు ఊట బావి కష్టాలు తీర్చేందుకు అధికారులు మా గ్రామానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని పేదవలస పంచాయతీ రంపుల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. రంపుల గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తుందిని తెలియడంతో రంపులు స్కూల్ వీధిలో ఉన్న ఊట గడ్డ, పంప్ హౌస్, వీటిని ఆర్ డబ్ల్యు జె ఈ కళ్యాణ్ క్షుణ్ణంగా పరిశీలించి మంచినీటి సమస్యను గ్రామస్తులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆర్డబ్ల్యూజేఈ మాట్లాడుతూ రంపులు స్కూల్ వీధిలో మంచిది సమస్యలు మూడు నాలుగు రోజుల్లో మంచినీటి సమస్య పరిష్కరిస్తామని, ఊటగడ్డ నీరు టెస్టింగ్ కు వాటర్ ల్యాబ్ పంపడం జరిగిందినీ , రెండు రోజుల్లో రిజల్ట్ వస్తుందనీ తెలపారు.. కొండ ఊట గడ్డ ద్వారా గ్రావిటీ వాటర్ కు 300 మీటర్లు పైపు అవసరం అవుతుందన్నారు. నేషనల్ హైవే రహదారి నిర్మాణ పనులు జరుగుతుండగా 300 మీటర్లు పైపు మరమ్మతులకు గురైందని దీన్ని నేషనల్ హైవే గుత్తేదారుడు మంచినీటి పైపు లైను నిర్మాణం చేపట్టి మంచినీరు అందిస్తామని ఆయన తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ వాటర్ ఇన్స్పెక్టర్ అశోక్, విరోజి త్రిమూర్తులు, గేమ్మెల దొరబాబు, వీరోజి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

165 మంది గిరిజన యువతను మోసం చేసిన కోవెల్ ఫౌండేషన్ సంస్థ

- ఏఎస్ఆర్ జిల్లా ఎస్పీని కలిసి బాధలు చెప్పుకున్న బాధితులు
- 8 నెలలు వారి చేత పనులు చేయించి బిల్లులు మార్చుకుని వారికి జీతాలు చెల్లించని వైనం

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : ప్రాణాంతకమైన కరోనా మహమ్మారి విజ్జురింపిస్తున్న సమయంలో అనేకమంది బయటకు రావడానికి కూడా భయపడిన పరిస్థితుల్లో అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో నాలుగు మండలాల్లో డేటాను సేకరించి వారికి కోవిడ్ వ్యాక్సిన్ వేయుటకు కోవెల్ ఫౌండేషన్ సంస్థకు కాంట్రాక్టర్ పద్ధతిలో బాధ్యత అప్పగించడం జరిగింది. అందుకుగాను నాలుగు మండలాల్లో 165 మంది ఉద్యోగులను కోవెల ఫౌండేషన్ సంస్థ ఉద్యోగంలోకి తీసుకొని వారి చేత డేటాను సేకరించి కోవిడ్ మొదటి, అలాగే బూస్టర్ డోసులతో సహా వారి చేత వంద శాతం పని పూర్తి చేయించి బిల్లులు మార్చుకోవడం జరిగింది కానీ పని చేసినటువంటి 165 మంది గిరిజనులకు జీతాలు చెల్లించకుండా వారికి శాశ్వత ఉద్యోగాలు కల్పిస్తామని మభ్యపెట్టి కాలం గడుపుతున్నటువంటి కోవెల్ ఫౌండేషన్ సంస్థ సీఈవో కృష్ణారావు ట్రస్ట్ మెంబర్ యుగంధర్ రెడ్డి వ్యాక్సినేషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజేష్ లపై క్రిమినల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేసి తాము కష్టపడిన కాలానికి జీతాలు ఇప్పించాలని శనివారం అల్లూరి జిల్లా ఎస్పీ ని కలిసి వారి బాధలను విన్నవించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని, ప్రోగ్రాం మేనేజర్ ఎస్ రామకృష్ణ డేటా ఎంట్రీ ఆపరేటర్ పి శ్రవణ్ కుమార్, అప్పాల రాజులతోపాటు భాగ్యశ్రీ చిట్టి బాబు సరోజినీ సత్యనారాయణ జ్యోతి అప్పలస్వామి ఆనంద్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

గోడౌన్‌కి క్రీడా మైదానం స్థల పరిశీలన

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో మేజర్ పంచాయతీగా చెప్పే కాశీపట్నంకు గోడౌన్ నిర్మాణం కు, ఆట స్థలం కు మంజూరైన నేపథ్యంలో అనంతగిరి తాసిల్దార్ సమక్షంలో స్థల పరిశీలన చేశారు.సర్వే నెంబర్ 58లో 30సెంట్ లు గోడన్ కొరకు సర్వే నెంబర్ 34లో 1 ఏకారా ఆటస్థలం కు కేటాయించినట్లు తాసిల్దార్ చెప్పారు మండల్ సర్వేయర్స్ తారకేశ్వరరావు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్రావు గ్రామస్తులు సమక్షంలో ఈ స్థల పరిశీలన చేశామని ఈ నివేదిక కలెక్టర్ అందిస్తే ఈ రెండు మంజూర అయి కాశీపట్నం లో నిర్మాణాలు చేపడతామని తాసిల్దార్ తెలిపారు.

దీపావళి సందర్భంగా అమెజాన్ డాట్ ఇన్‌లో పలు ఉత్పత్తుల పై రాయితీలు

విశాలాంధ్ర-పాడేరు : దీపావళి సందర్భంగా అమెజాన్ డాట్ ఇన్‌లో పలు ఉత్పత్తులపై ప్రత్యేక రైతులు అందిస్తున్నారు. అమెజాన్ డాట్ ఇన్‌లో దివాలీ స్టోర్ ప్రారంభించారు. వస్తువుల పైన ఉత్తేజభరితమైన ఆఫర్లను క్రెడిట్, డెబిట్ కార్డ్ లావాదేవీల పైన రూ. 9,000 వరకు 10 శాతం ఆదాలతో పాటు పొందండి ఐసీఐసీఐ బ్యాంక్, ఏక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడిఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ మరియు హెచ్ఎస్ బిసి బ్యాంక్ నుండి క్రెడిట్ కార్డ్ ఈఎంఐలను కూడా పొందవచ్చని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. అమెజాన్ డాట్ ఇన్ పై రూ. 10,000కి పైగా చేసిన కొనుగోళ్ల పై హెూమ్ అండ్ కిచెన్ యొక్క ఎంపిక చేసిన ఉపకరణాల పై రూ. 1000 తగ్గింపు, కనీసం రూ. 1,500 కొనుగోళ్లతో హెూమ్, కిచెన్ మరియు అవుట్ డోర్ అవసరాల పై రూ. 300 తగ్గింపు వస్తుందన్నారు. ఎత్నిక్ వేర్, వాచీలు మరియు స్మార్ట్ వాచీల పైన ప్రత్యేకమైన డీల్స్ తో పాటు ప్రముఖ ఫ్యాషన్, బ్యూటీ బ్రాండ్స్ పై 80 శాతం వరకు ఆదాలు. ప్రీమియం స్మార్ట్ ఫోన్లు పైన 40 శాతం వరకు తగ్గింపుతో వస్తున్నాయన్నారు. ఇవే కాకుండా అనేక ఉత్పత్తులపై భారీ ఆధారాలు సొంతం చేసుకోవచ్చని చెప్పారు.

గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సస్పెన్షన్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : అరకులోయ గురుకుల బాలుర (పి వి టి జి) ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థి బద్నాయిని ప్రవీణ్ కుమార్ శనివారం కేజీహెచ్ లో మృతి చెందిన సంఘటనలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, తెలుగు(పిజిటి) ఉపాధ్యాయుడు వై. రామనరసింహం ను సస్పెండ్ చేస్తూ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

చిరస్మరణీయుడు దివంగత కామ్రేడ్ గొడ్డేటి దేముడు

గొడ్డేటి దేముడు సేవలు చిరస్మరణీయం ఎనలేనివి
మండల కేంద్రంలో ఘనంగా గొడ్డేటి దేముడు 9వ వర్ధంతి
నివాళులర్పించిన సిపిఐ పార్టీ నాయకులు

విశాలాంధ్ర-చింతపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు చింతపల్లి మాజీ శాసనసభ్యుడు దివంగత కామ్రేడ్ గొట్టేటి దేముడు 9వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల నాయకులు గొడ్డేటి దేముడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ పార్టీ చింతపల్లి, జి.కే.వీధి మండలాల కార్యదర్శిలు పేట్ల పోతురాజు, కంచిపాటి సత్తిబాబుల ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొడ్డేటి దేవుడు పార్టీలో చేరకముందు ప్రభుత్వ ఉద్యోగి (టీచర్) గా విధులు నిర్వహిస్తుండేవారన్నారు. ఆయన వ్యక్తిత్వాన్ని గుర్తించిన భారత కమ్యూనిస్టు పార్టీ 1994లో ఆయనకు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం ఇచ్చి సార్వతిక ఎన్నికల్లో చింతపల్లి స్వాతంత్ర నియోజకవర్గం నుంచి సిపిఐ పార్టీ అభ్యర్థిగా 1995లో పోటీ చేయించారన్నారు. కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా రెండుసార్లు విజయం సాధించారన్నారు. మన్య ప్రాంత ప్రజలందరికి నిస్వార్ధంగా సేవలందించిన చిరస్మరణీయుడు దేముడన్నారు. పేద ప్రజల కోసం అలు పెరుగని పోరాటం చేశారని, ఈ ప్రాంతంలో పోరాటం చేసి వేల ఎకరాల భూమిని ప్రజలకు దక్కేలా చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం బాక్సైట్ మైనింగ్ తవ్వకా లను జరగకుండా చూసిన ఏకైక వ్యక్తి దేముడన్నారు ఎప్పుడు ప్రజల కోసమే ఆలోచించే వ్యక్తిగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మధ్యలో చిరస్మరణీయుడిగా దేముడు స్థానం సంపాదించుకున్నారన్నారు. అనేక పార్టీల వాళ్లు ఆహ్వానించి ఆశలు కల్పించిన కమ్యూనిస్టు పార్టీ తప్ప వేరే పార్టీలోకి వెళ్ళేది లేదని నిర్మొహమాటంగా చెప్పి ఊపిరి ఉన్నంతవరకు కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగిన నిస్వార్థపరుడు దేముడు అన్నారు. ఆయన మృతి చెంది 8 ఏళ్ళు పూర్తి అయినప్పటికీ కమ్యూనిస్టు నాయకులందరూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేసేందుకు తపిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్.రహిమాన్ (బుజ్జి), ఆ పార్టీ నాయకుడు ఎర్ర బొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సేగ్గే సత్తిబాబు, మాజీ ఉపసర్పంచ్ గంజారి రమణ, వంతల టిష్యూ బాబు, గొల్లోరి కామేశ్వరరావు పొట్టుకూరి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ ప్రధాన కార్యాలయాన్ని అరుకు ఎంపీ సందర్శన

విశాలాంధ్ర-అరకు : గిరిజన సహకార సంస్థ (జిసిసి) స్థాపితం దినం సందర్భంగా విశాఖలోని జిసిసి ప్రధాన కార్యాలయాన్ని అరకు ఎంపీ గుమ్మ తనూజ రాణి సందర్శించి జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారి తో సమావేశమయ్యారు. ముఖ్యమైన సమస్యలు, పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దళారీ వ్యాపారస్తుల నుంచి కాపాడే లక్ష్యంగా ఏర్పాటు అయినా రాజ్యాంగబద్ధ సంస్థ గిరిజన సహకార సంస్థ.. అడవితల్లిపై ఆధారపడి బ్రతికే గిరిజనులకు జీవనోపాధిని కల్పించాలన్నారు. గిరిజనుల నుంచి కొనుగోలు చేసిన ఉత్పత్తులను వెనువెంటనే విక్రయించాలన్నారు. కాఫీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. జిసిసి డివిజనల్, గిరిజన ప్రాథమిక పరపతి సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. కాఫీ సేకరణకు సంబంధించి ఏజెన్సీలో మారుమూల పల్లె ప్రాంతాలకు కూడా జిసిసి సిబ్బంది వెళ్లి రైతు ఇంటి ముంగిటనే ఎలక్ట్రానిక్ కాటా ద్వారా ఖచ్చితమైన తూకంతో సేకరించాలని కాఫీ సేకరణకు సంబంధించి నగదును రైతుల బ్యాంకు ఖాతాలోకి నేరుగా 24 గంటల్లోగా జమ అయ్యేలాగా జిసిసి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గిరిజన సహకార సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు ప్రమోషన్లు కల్పించాలని ఖాళీగా ఉన్న పోస్టులు మరియు ఔట్సోర్సింగ్ పోస్టులు గిరిజన యువతకు నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగ కల్పన భర్తీ చేయాలన్నారు. జిసిసి సంస్థకు సంబంధించి చర్చించిన అనేక విషయాల కొరకు ప్రణాళికలు రూపొందించి చర్యలు చేపడతామని జిసిసి ఎండి హామీ ఇచ్చినట్టు ఎంపీ ఈ సందర్భంగా తెలిపారు.

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి : ఆరోగ్య మిత్ర సిబ్బంది డిమాండ్

విశాలాంధ్ర-ముంచింగిపుట్ : అల్లూరి సీతారామరాజు జిల్లా డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద అనేక ఏళ్లుగా పనిచేస్తున్న తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో గల సిహెచ్సీలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్ర సిబ్బంది డిమాండ్ చేశారు. రాష్ట్ర వైద్యమిత్ర ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు శనివారం ఆరోగ్య మిత్రలు జి.గోపాల్ రావు, జి.మహేశ్వరి, కె.తేజవతి. ఎన్టీఆర్ వైద్యసేవ డిఈఒ కె.వంశీక్రిష్టలు నల్ల బ్యాడ్జీలతో విధులకు హజరయ్యారు. న్యాయమైన సమస్యలు పరిష్కరానికై ఈ నెల 29న చేపట్టబోయే ధర్నా కార్యక్రమానికి సంబందించి : ఆసుపత్రి సూపరిటెంట్ కె.గీతాంజలికు ముందస్తు సమ్మె నోటిసు ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవ పథకంలో వైద్య మిత్రలుగా 17 ఏళ్లుగా వని చేస్తున్నప్పటికి తమను కనీస వేతనాలు జరగడం లేదన్నారు. తమ సమస్యలపై రాష్ట్ర వైద్యశాఖ అధికారులకు, వైద్యశాఖ మంత్రులకు యూనియన్ నేతలు పలు దఫాలుగా విన్నవించిన సమస్యలు వరిష్కరించడం లేదన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవలో ఇన్నేళ్లుగా పని చేస్తూ ఇప్పటికే కొంతమంది పదవి విరమణ' పొందగా మరికొందరు ఉద్యోగ విరమణ వయస్సు దగ్గర్లో ఉన్నారన్నారు. ఈ నెల 14 నుంచి 28వ తేదీ వరకు సానుకూలమైన పద్ధతులలో వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. కానీ నేటికి ప్రభుత్వం నుంచి నుం ఎటువంటి స్పష్టమైన హామ్ రాకపోవడం బాదకరమన్నారు. అలాగే 17ఏళ్ల సర్వీసును పరిగణలో తీసుకుని క్యాడర్ కల్పించి సమాన పనికి సమాన వేతనం అమలు చేసి ప్రభుత్వ కాంట్రారు ఉద్యోగులుగా గుర్తించాలని, ట్రస్ట్ పీల్డ్ సిబ్బందికి నిర్వహించిన వన్ టైమ్ ఎగ్జామ్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్టీఆర్ వైద్యసేవలో పని చేస్తున్న పీల్డ్ సిబ్బందికి అంతరత ప్రమోషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, మరణించిన సిబ్బందికి 15లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, రిటైర్మెంట్ అయిన, అవుతున్న సిబ్బందికి 10లక్షలు గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకై ఈ నెల 29న సమ్మెకు హాజరు కానున్నమని వారు తెలిపారు.

గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ ముగుస్తుండడంతో అమేజాన్-పే రాయితీలు

విశాలాంధ్ర-పాడేరు : అమేజాన్ పే ఈచివరి నిముషం లావాదేవీలను నిరంతరంగా, సరసంగా, మరియు అత్యంత బహుమాన పూర్వకంగా చేయడానికి ఇక్కడ సిద్ధంగా ఉంది. మీరు వేగవంతమైన విహార యాత్ర కోసం బుక్కింగ్ చేయాలని కోరుకున్నా, ధనత్రయోదశికి డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేయడానికి లేదా కుటుంబ సభ్యులకు డబ్బులు పంపించడానికి, అమేజాన్ పే క్యాష్ బాక్, డిస్కౌంట్లు మరియు బంపర్ రివార్డ్స్ ను వివిధ శ్రేణులలో అందిస్తోంది. ఈ పండగ సీజన్ లో అమేజాన్ పే నుండి అత్యంత ప్రయోజనాన్ని మీరు ఏ విధంగా పొందవత్తు మరియు ఏవైనా ఆదాలను మీరు కోల్పోకుండా నిర్ధారించవచ్చు. ఆకర్షణీయమైన డిస్కౌంట్లతో ప్రయాణం, డిజిటల్ గోల్డ్ పై భారీ ఆదాల, యాప్స్‌లో అద్భుతమైన ఆఫర్లు, అమేజాన్‌పే లేటర్ యూజర్ల కోసం ప్రత్యేకమైన రివార్డ్స్ తదితర భారీ రైతులు అందిస్తున్నారు.

కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : వెలుగులో వివోఏల కాల పరిమితి సర్క్యులర్ ను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేస్తామని విజయవాడలో జరిగిన ధర్నాలో తెలుగుదేశం పార్టీ హామీచ్చిందన్నారు. అధికారంలో వచ్చిన తర్వాత రాష్ట్ర మంత్రి శ్రీనివాసరావు స్వయం శక్తి సంఘాలను మూడు సంవత్సరాలకు మార్చే అవకాశం ఉందని చెప్పడం విచారకరమన్నారు. ఏళ్ల తరబడి పని చేస్తున్న వీరికి నోటీసులు జారీ చేయకుండా 75మందిని తొలగించడం సరికాదన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని వివోఏల కాల పరిమితి సర్క్యులర్ను రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు.

ఏనుగుల సంచారంపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో రెండు ఏనుగుల గుంపులు వేర్వేరు ప్రాంతాల్లో సంచరిస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీ అధికారి జీఏపి ప్రసూన తెలిపారు. పార్వతీపురం మండలం దిబగుడివలస గ్రామపరిధిలో 7 ఏనుగులతో కూడిన ఒకగుంపు, భామిని మండలం జామిగూడ గ్రామసమీపంలో 4 ఏనుగులతో కూడిన మరో గుంపు సంచరిస్తున్నాయన్నారు. ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఇచ్చిన సూచనలను ఖచ్చితంగా పాటించాలని ఆమె అభ్యర్థించారు. అడవి ఏనుగులు రోజులో ఎక్కడైనా సంచరించే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో మంద ఉన్నప్పుడు గ్రామస్థులు, వ్యవసాయ పొలాలకు వెళ్లవద్దని సూచించారు. గ్రామ పెద్దలు, సర్పంచ్, సచివాలయం ఉద్యోగులు, పోలీసు శాఖ ఇతర శాఖలు గ్రామస్థులకు అవగాహన కల్పించడంలో అటవీ శాఖకు సహాయం చేయాలని ఆమె కోరారు. అటవీ శాఖ మాత్రమే ఏనుగులను అదుపు చేయడం కష్టమని, ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో చేయాల్సినవి, చేయకూడని వాటిపై అటవీశాఖ ప్రజలకు అవగాహన కల్పిస్తుందని ఆమె చెప్పారు. అటవీ శాఖ పర్యవేక్షణను ఎవరైనా అడ్డు కున్నా, ఏనుగుల దగ్గరికి వెళ్లేందుకు ప్రయత్నించినా చట్ట ప్రకారం కఠిన శిక్షలు ఉంటా యని అన్నారు. ఏనుగులను సందర్శించడానికి, ఆహా రాన్ని అందించడానికి వందల సంఖ్యలో ప్రజలు గుమిగూడ డాన్ని గమనించామని అన్నారు. ఏనుగులు అడవి జంతువులని, వాటి ప్రవర్తనను అంచనా వేయడం కష్టమని ఆమె చెప్పారు. జంతువులను రాత్రింబవళ్ళు ట్రాక్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సహకరించకపోతే రక్షించడంలో విఫలమవుతామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏనుగులు ఈ ప్రాంతానికి అలవాటు పడ్డాయని, గత 5 నుండి 6 సంవత్సరాలుగా ఆయా ప్రాంతాల్లో ఉంటున్నాయని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజలను రక్షించడం అటవీ శాఖ బాధ్యత మాత్రమే కాదని, గ్రామాల్లో ఏనుగులు సంచరిస్తున్న గ్రామాల్లో 144 సెక్షన్‌ను అమలు చేయడంలో రెవిన్యూ, పోలీసు శాఖల సహకారం అందించాలని ఆమె అభ్యర్థించారు.

పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ పి.నారాయణరావు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పోలీసు సేవలు, రక్షణ చట్టాలు, బాలిక, మహిళా రక్షణ చట్టాలు, గృహహింస చట్టం, పోలీసులు వినియోగించే ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో మీడియా జర్నలిస్టుపై దాడి అమానుషం

ఏపియుడబ్ల్యుజె యూనియన్ ఖండిస్తూ కలెక్టరేట్ వద్ద నిరసన

విశాలాంధ్ర-బెలగాం : మీడియా జర్నలిస్టుపై దాడి జరిగిన సంఘటనకు నిరసనగా ఏపియుడబ్ల్యుజె యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అల్లువాడ కిషోర్, గంగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. దాడిని తీవ్రంగా ఖండించారు. పార్వతీపురం పట్టణంలో ఒక రెస్టారెంట్ వద్ద శుక్రవారం రాత్రి ఓ మీడియా జర్నలిస్టుపై పార్వతీపురం పట్టణానికి చెందిన గ్రంధి రామారావు భౌతిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో జర్నలిస్టు తలకు తీవ్ర గాయాలయ్యాయి. పార్వతీపురం పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపియుడబ్ల్యుజె యూనియన్ సభ్యులు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్వతీపురం ప్రింటు మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐటిడిఏలో ప్రజా సమస్యల వేదిక కార్యక్రమం : కలెక్టర్

విశాలాంధ్ర-సీతంపేట : ఐటిడిఏ లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సీతంపేటలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. సీతంపేట ఐటిడిఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలు తమ ఆర్జీలను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమర్పించవచ్చని ఆయన అన్నారు. జిల్లా అధికారులు అందరూ పిజిఆర్ఎస్ కు హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

సుందర పార్వతీపురం ఆర్ట్ గ్యాలరీని ప్రారంభించిన మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం : సుందర పార్వతీపురం కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి శనివారం ప్రారంభించారు. సుందర పార్వతీపురం రూపొందాలని ఆమె ఆకాంక్షించారు. ప్రతిఒక్కరు ఇందులో భాగస్వామ్యమై జిల్లా వ్యాప్తంగా పరిశుద్ధ వాతావరణం ఏర్పాటు చేయడంతో పాటు సుందరమైన ప్రకృతి సోయగల పరిసరాలను రూపకల్పనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్, కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవనాయుడు, ఐసీడీఎస్ పీడీ ఎం.ఎన్.రాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కమిటీ సభ్యురాలిగా అరకు ఎంపీ

విశాలాంధ్ర-బలిజిపేట : భారతప్రభుత్వం పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇదివరకు అరుకు ఎంపీకి హౌసింగ్ మరియు అర్బన్ వ్యవహారం మరియు (ఓబీసీ) జాతీయ ఇతర వెనకబడిన తరగతుల సంక్షేమ కమిటీ సభ్యురాలిగా నియమించగా, నేడు రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కమిటీ సభ్యురాలిగా అరుకు పార్లమెంట్ సభ్యురాలు డా.ఎగుమ్మ తనూజరాణిని నియమిస్తూ భారత ప్రభుత్వం పార్లమెంట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మండల ప్రజా ప్రతినిధులు వైసీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

కాశీపట్నం పంచాయతీలో గ్రామసభ

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో కాశీపట్నం గ్రామపంచాయతీలో శనివారం గ్రామసభ నిర్వహించడం జరిగినది, ఈ సభలో2023 నుంచి 2024 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి 63 రకాల పనులుకు సంబంధించి రికార్డులను తనిఖీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆర్ పి వరాహమూర్తి సామాజిక తనిఖీలు నిర్వహించి సంతృప్తి వ్యక్తపరిచితిరి గ్రామ సభలో వివిధ రకాల పనుల గురించి ప్రజలతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ గ్రామ సభకు గ్రామపంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్ మరియు కోట్ల నారాయణరావు గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈశ్వరమ్మ మరియు ఉపాధి హామీ సిబ్బంది కాశీపట్నం గ్రామ,పంచాయతీ సెక్రెటరీ పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో వెండర్ల విధానానికి స్వస్తి పలకాలి

మండల సర్పంచ్‌లు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-సీతానగరం : అన్నిరకాల ఉపాధి హామీ పనులు ఎంజీఎన్ఆర్ఇజీఎస్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో జరగాలని తప్ప వెండర్ల విధానానికి స్వస్తి పలకాలని సీతానగరం మండల సర్పంచులు డిమాండ్ చేశారు. శనివారం నాడు వారంతా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద కలిసి సమావేశాన్ని నిర్వహించి వినతి పత్రాన్ని ఎంపీడీవో పాండ్రంకి త్రివిక్రమ రావుకు అందజేశారు. కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి విరుద్ధంగా వెండర్ల విధానం ద్వారా పనులు చేపట్టి దోపిడీకి తెరలేపడం జరిగినదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, 2005 చట్టం ప్రకారం ప్రతి పంచాయతీలో కూడా రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన సర్పంచుల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా పంచాయతీల ద్వారా నగదు చెల్లింపులు చేపట్టడం ఇన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తున్న పద్ధతని, దీనిని కాదని కూటమి నాయకులు కొత్త విధానాన్ని ఆచరిస్తున్నారని తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచులను కాదని వెండర్ల ద్వారా ఉపాధి హామీ పనులను చేపట్టి నేరుగా వారికి బిల్లులు చెల్లించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆగస్టు 14న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి రికార్డు సృష్టించామని గొప్పలు చెప్పుకున్నారని, ఇదే ఉపాధి హామీ పనులలో సర్పంచుల హక్కులను కాలరాస్తూ సర్పంచులును నిర్వీర్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.గ్రామ ప్రజల ద్వారా నేరుగా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ సర్పంచుల ద్వారానే ఉపాధి హామీ పనులను చేపట్టి వారి ద్వారానే నగదు చెల్లింపులు జరిగేలా చూడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జడ్పిటిసి బాబ్జి, తదితరనాయకులతోపాటు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పీహెచ్‌సీలను డిఐఓ డాక్టర్ నారాయణ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : మండలం రేగిడి, దుడ్డుఖల్లు పిహెచ్సీలను, నెల్లికెక్కువ అంగన్వాడీ సెంటర్‌ను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ ఎం. నారాయణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. షెడ్యూల్ ప్రకారం టీకా అర్హులైన పిల్లలు, గర్భిణీల వివరాలు, గడువు తేదీలను, టీకా కార్డుల్లో పరిశీలించారు. వ్యాక్సిన్ కాల పరిమితి తనిఖీ చేశారు. ఐదేళ్ళ లోపు పిల్లలకు సకాలంలో టీకా వేయడం జరిగిందా అని, ఎవరైనా డ్రాప్‌ఔట్స్/లెఫ్ట్ ఔట్స్ ఉంటే గుర్తించి టీకా పూర్తి చేయాలన్నారు. టీకాలు వేయడం పూర్తిన వెంటనే నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు, ఎదుగుదల నమోదు రికార్డులు పరిశీలించారు. పిల్లలు పౌష్టికాహారం సరిగా తీసుకునేలా చూడాలన్నారు. పిల్లల్లో శ్వాస సంబంధమైన సమస్యలు, జ్వరం, మొదలగు వ్యాధులు గుర్తిస్తే వెంటనే తగు చికిత్స అందజేసి పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో త్రాగు నీటి స్వచ్ఛత పరీక్షలు ప్రతీ వారం నిర్వహించాలని, సూక్ష్మజీవుల కలుషితాన్ని గుర్తిస్తే తక్షణమే సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. కలుషిత నీరు, ఆహారం వల్ల ప్రబలే వ్యాదుల గురించి, చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై గ్రామ సభ ఇతర సమావేశాల్లో ప్రస్తావించి తగు కార్యాచరణ కొరకు సంబంధిత శాఖల, ప్రతినిధుల సమన్వయంతో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తూ, ప్రజలు రోగాల బారిన పడకుండా చూడాలన్నారు. ప్రతీ నెలా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ అనారోగ్య లక్షణాలతో ఉన్నవారిని గుర్తించి తగు చికిత్స అందించాలన్నారు. ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది గృహ సర్వేలు చేపడుతూ గర్భిణీ, బాలింతలు, పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని డాక్టర్ నారాయణ సూచించారు. వివరాలన్నీ ఇ-ఆశా యాప్ లో నమోదు చేయాలన్నారు. అలాగే రేగిడి జీటిడబ్ల్యూఎజిహెచ్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు వెంకట ప్రతాప్ కుమార్, ప్రవీణ్ కుమార్, సూపర్వైజర్ జయగౌడు, ఐసిడిఎస్ పిఒ సిహెచ్ సుశీల దేవి, రేగిడి జీటిడబ్ల్యూఎజిహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ సుగుణ, వార్డెన్ జోగులత, దుడ్డుఖల్లు పిహెచ్సీ ఈఓ సత్యరాజ్, సూపర్వైజర్ పెంటమ్మ, లేబ్ టెక్నీషియన్ రాము, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

29న పాలకొండలో జాబ్ మేలా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా ఈనెల 29వ తేదీన పాలకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయి కృష్ణ చైతన్య తెలిపారు.ఈ జాబ్ మేళాకు పదవ తరగతి ఇంటర్మీడియట్ ఐటిఐ డిగ్రీ చదువుకొని 18 నుండి 25 సంవత్సరములు ఉన్నటువంటి నిరుద్యోగ యువతి యువకులు అర్హులన్నారు.కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ మరియు యువకులకు తమ వివరములను నైపుణ్యం ఏపీ వెబ్సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు డ్రైవ్ జరుగు ప్రదేశంలో హాజరు కావాలనిమరిన్ని వివరములకు 6301275511 నందు సంప్రదించాలని కోరారు.

విశాలాంధ్ర

- అల్లూరి సీతారామరాజు
- పార్వతీపురం మన్యం

పేజీ : 2

ఆదివారం 27, అక్టోబరు 2024

విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఫెడరేషన్ కార్యకర్తలు

విశాలాంధ్ర బెలగాం : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లాకు నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎస్. త్రినాధ నాయుడును శనివారం ఫెడరేషన్ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. ఈశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనంజయరావు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖను అభివృద్ధి పరంగా రాష్ట్రంలో అగ్రగామిగా నిలపటానికి మీకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు వి. ధనంజయనాయుడు, వి. కూర్మనాయుడు, అదనపు కార్యదర్శి పి.ఎస్ మోహన్ రావు, మహిళా కార్యదర్శి ఎ. భవాని, సీతానగరం మండల శాఖ అధ్యక్షులు ఎస్. సత్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి పి. సత్యనారాయణ, ఉపాధ్యాయులు పి. శ్రీరాం, ఎం. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

28న సీతంపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం : సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని సీతంపేటలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సీతంపేట ఐటిడిఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలు తమ అర్జీలను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమర్పించవచ్చని ఆయన అన్నారు. జిల్లా అధికారులు అందరూ ఈపిజిఆర్ఎస్‌కు సీతంపేటలో హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

టిడిపి పూర్వ వైభవానికి లక్ష్యంగా సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : టిడిపి బలోపేతంతోపాటు పూర్వ వైభవానికి లక్ష్యంగా సభ్యత్వ నమోదు ప్రక్రియను చేపట్టనున్నామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడుము.సుబ్బారావు చెప్పారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అరకు నియోజకవర్గంలో టిడిపి పూర్వ వైభవం సంతరించేలా కార్యకర్తలను సిద్ధం చేయడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు చేపడతామన్నారు. సభ్యత్వం పొందిన ప్రతిఒక్కరికి బీమాతోపాటు సాదర మరణానికి ఆదుకోవాలనే లక్ష్యంతో పార్టీ అధినేత పూనుకో వడం అభినందనీయమన్నారు. సభ్యత్వ నమోదులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ అధ్యక్షుడు సుబ్బారావు, నాయకులు ఆనందరావు, చినగెన్ను, సింహాద్రి, భాస్కరరావు, కుమార్, దనుర్జాయ్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత నమోదు వేగవంతంగా పూర్తి చేయాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజారావు

విశాలాంధ్ర- దుంబ్రిగూడ : భారతీయ జనతా పార్టీ (బిజెపి) సభ్యత నమోదు లను త్వరితగతిన పూర్తి చేయాలని అల్లూరి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు పాంగి.రాజారావు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులకు శనివారం పత్రిక ప్రకటను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కొరకు అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ముందు తీసుకెళ్తూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే విధంగా మండల, పంచాయతీ స్థాయి బిజెపి నాయకులు ప్రత్యేక దృష్టి సారిస్తూ పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పార్టీ సభ్యత నమోదు ఈనెల 30 వరకు గడువు ఉందని, అల్లూరి జిల్లా అన్ని మండలాల్లో బిజెపి పార్టీ సభ్యత నమోదును మండల నాయకులు, పంచాయతీ నాయకులకు కార్యకర్తలకు వేగవంతంగా పూర్తి చేయాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

పశుగణను విజయవంతం చేయండి : వైద్యాధికారిణి రాజశ్రీ

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : గిరిజన గ్రామాల్లో పశుగణను విజయవంతం చేయాలని పశు సంవర్ధశాఖ వైద్యాధికారిణి రాజశ్రీ అన్నారు. స్థానిక పశుసంవర్ధక కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు అనంతరం గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పశుగణనతో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి దోహదపడు తుందన్నారు. పశు గణనతో గిరిజన రైతులకు సంక్షేమ పథకాలను అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. సర్వేను ప్రారంభించి రైతు సంక్షేమానికి ఊతమివ్వాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు సుబ్బారావు, సంజీవ్, రమేష్, జయరాజు, కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-చింతూరు : రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీషదేవి, విజయభాస్కర్ ఆదేశాలమేరకు చింతూరు మండలం కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి నాయకత్వంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు గెద్దం సురేష్ కుమార్ చౌదరి, సీనియర్ నాయకుడు బిసి సెల్ అధ్యక్షుడు అకోజు నూకచారి, మండల ఉపాధ్యక్షుడు వాస శ్రీరాంరెడ్డి, ఐటీడీపీ మండల కోఆర్డినేటర్ శ్యామల వినోద్, కల్లేరు గ్రామ బూత్ ఇంచార్జీ బంధం రాజు, రమణరెడ్డి, పి.ప్రసంగి, సయ్యద్ ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులంటే అధికారులకు ఎందుకంత చిన్నచూపు

రవికిరణ్ మరణానికి కారణమైన వయసు ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి

అఖిల భారత విద్యార్థి సమాఖ్య అల్లూరి జిల్లా సమితి డిమాండ్

విశాలాంధ్ర-చింతపల్లి : అరకు వ్యాలీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బొడ్నాయిక్ రవికిరణ్ మరణానికి కారణమైన వైస్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాజశేఖర్ అన్నారు. విలేకరు సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ గిరిజన గురుకుల పాఠశాల అరకువ్యాలీలో 10వ తరగతి చదువుతున్నా బడ్నాయిక్ రవి కిరణ్ అనే విద్యార్థి కేజిహెచ్‌లో చనిపోవడానికి కారణమైన అరకు వ్యాలీ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వం ఉచిత నిర్బంద విద్యను అందించాలనుంటే, దానికి వ్యతిరేకంగా అరకువ్యాలీ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పాఠశాలలో చదువుతున్న బోడ్నాయక్ రవి కిరణ్ అనే విద్యార్థికి తల పగిలేలా కొట్టడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించడం సరికాదన్నారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులు చనిపోతున్నా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి చనిపోయిన విద్యార్థి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేసియా అందించాలన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి భరోసా ఇవ్వాలన్నారు. విద్యార్థి మృతికి కారణమైన పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ మండల నాయకులు జి. సిద్ధార్థ, కె. చంటి, బి. వంశీ, పి. శామ్యూల్, జి. రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి శ్రీకారం

మురుగు కాలువ, కల్వర్టు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పంచాయతీ పరంగా చర్యలు చేపట్టడం జరిగిందని పంచాయతీ సర్పంచ్ దురియ పుష్పలత అన్నారు. స్థానిక రామాలయం వీధిలోని పాత గ్రామీణ బ్యాంక్ వద్ద నుండి స్థానిక సోయల్ ఆఫీస్ భవనాల వరకు మురుగు కాలువ (డ్రైనేజ్), సకల దేవత ఆలయం ప్రక్కన శిథిలమై రహదారి మధ్యలో రంధ్రం ఏర్పడిన కల్వర్టు పునర్నిర్మాణ పనులకు సంబంధించి శనివారం స్థానిక ఎంపిటిసి 1 దాసరి దార లక్ష్మి, ఎంపీటీసీ 2 చిందాడ జయలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి , తెదేపా అరకు పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు లక్కోజు నాగభూషణం లతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరంగా గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా గతంలో ప్రతిపాదనలు పెట్టిన పనులు అన్నింటిని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గతంలో నిధులు లేక ఆగిన పనులను కూడా గ్రామ సభలు తీర్మానంతో గుర్తించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంకల్పించా మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లల రాములు, భాను, వైకాపా నాయకులు దాసరి మత్యరాజు, వరహాలు బాబు, లోవరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలను సందర్శించిన ఏపీ ఓపెన్ స్కూల్ రాష్ట్ర పరిశీలకులు

వాల్ పోస్టర్‌ని ఆవిష్కరించిన రాష్ట్ర పరిశీలకులు

విశాలాంధ్ర-చింతూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ రాష్ట్ర పరిశీలకులు గోపికృష్ణ శనివారం చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించినారు. ఆయన తొలుత రంపచోడవరం, దేవీపట్నం మండలం ఇందుకూరుపేట మారేడుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన అనంతరం చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరుకున్నారు. జూనియర్ కళాశాల సిబ్బందితోఆయన మాట్లాడుతూ చదువుకోవాలని ఆసక్తి కలిగిన విద్యార్థులను, చదవకుండా బడిబయట ఉన్న విద్యార్థులను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించుచున్న ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి, ఇంటర్ విద్యను అభ్యసించేలా చేయాలని, అడ్మిషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఏపీ ఓపెన్ స్కూల్ అడ్మిషన్ ప్రక్రియకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దూరవిద్య విద్యావిధానంలో చదివిన వారు కూడా అనేక రంగాలలో ఉద్యోగాలు సంపాదించి మంచి స్థాయిలో ఉన్నారని, కావున మీకు తెలిసిన బంధువులు, ఇరుగు పొరుగువారు. ఎవరైనా ఉంటే వారికి ఈవిషయాన్ని తెలియజేసి చదువుకునేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిక్స్ అధ్యాపకులు దాసరి శ్రీనివాసరావు, ఇంగ్లీష్ అధ్యాపకులు కోఆర్డినేటర్ లాడే శ్రీనివాసరావు, బోటనీ అధ్యాపకులు పప్పుల రాము, విఆర్ పురం జిల్లా పరిషత్ హై స్కూల్ ఓపెన్ కోఆర్డినేటర్ కారం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-కురుపాం : పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఈ రోజు నీలకంఠపురం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్‌హౌస్ ఎస్ఐ నీలకంఠ రావు నిర్వహించారు. నీలకంఠపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ స్కూల్ బాలురుకు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి వారికి పోలీస్ విధులు, స్టేషన్‌లో రిసెప్షన్, లాకప్స్ ప్రాపర్టీ రూమ్స్, కంప్యూటర్ రూమ్, స్టేషన్ సెంట్రీ పోస్ట్, రేడియో సెట్, స్టేషన్‌లో నమోదైన కేసులు, మొదలైన వాటిగురించి వివరించటం జరిగింది.అలాగే డెమో ఏక్సిడెంట్ కేస్ లో నేరస్థలం నిర్మించి ఆ కేస్‌లో నేరస్థలంను ఏవిధంగా పరిరక్షించాలి, దర్యాప్తు ఎలా చేస్తామో విద్యార్థులకు తెలియచేశారు.

విశాలాంధ్ర-గంగవరం : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎస్సై డి.భూషణం విద్యార్థులు, ఉపాధ్యాయులకు పోలీస్ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల విధులు, బాధ్యతలు, పోలీసులు వినియోగించే తుపాకులు, ఇతర ఆయుధాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతంపేట : పోలీసుల అమర వీరుల దినోత్సవం ను పురష్కరించుకుని శనివారం పోలీసు చట్టాలు పైన ఏపీ ఆర్ ఎస్ గర్ల్స్ విద్యార్థులకు, పోలీసులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంచి నడవడిక, సొసైటీ పై నమ్మకం, ఉన్నత చదువులతోనే దేశ అభివృద్ధి జరుగు తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్టేషన్ రికార్డుల మెంటినెన్స్, ఖైదీలు ఉండే సెల్, పోలీసు రిషప్షన్ ఎఫ్ఐఆర్ నమోదు తదితర అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అమ్మనరావు, ఏఎస్ఐ సంజీవరావు, పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ గురుమూర్తి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: క్షేత్ర స్థాయిలో సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ప్రాజెక్ట్ అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా అభివృద్ధిలో ఐటిడిఎలు భాగస్వాములు కావాలని సూచించారు. ఇక నుండి ప్రతి నెలా నాల్గవ శనివారం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారుల సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రానున్న ఐదేళ్ళలో ప్రతి ఏడాది 15శాతం వృద్ధి రేటు సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఉపాధ్యాయుడు లేని చెలకవీధి పాఠశాల

విశాలాంధ్ర-జికె వీధి : గూడెం కొత్త వీధి మండలం, అమ్మవారి దారకొండ పంచాయతీ, చెలక వీధి గ్రామ పాఠశాలలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగా, ఉపాధ్యాయుడును నియమించక పోవడంతో, పాఠశాల పిల్లలు ఇంట్లోకే పరిమితమై పశువులు కాపుకు, వ్యవసాయం పనుల్లోకి వెళు తున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ మేము చదువుకోక వ్యవసాయం చేసుకుంటున్నాం మా పిల్లలు మాలాగా కాకుండా, చదువుకొని మంచి ఉద్యోగ, భవిష్యత్తులో మంచిగా స్థిరపడాలని, ఉద్దేశంతో మా చేలకవీధి గ్రామానికి ఉపాధ్యాయుడు లేక పిల్లలు చదువుకోలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి చెలక వీధి గ్రామా పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామస్తులు తల్లిదండ్రులు కోరారు.

ప్రవీణ్‌కుమార్ మృతికి కారకులైన వైస్ ప్రిన్సిపాల్‌ను అరెస్టు చేయాలి

- ఆ కుటుంబానికి 10 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలి
- విద్యార్థిని విద్యార్థులు మృత్యువాత పడకుండా అధికారులు చొరవ తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ
- గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : అరుకు ఏపీఆర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బడ్నాయక్ ప్రవీణ్ కుమార్ మృతికి కారణమైన వైస్ ప్రిన్సిపల్ ను క్రిమినల్ కేస్ నమోదుచేసి అరెస్టు చేయాలని ,మృతిచెందిన విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయితీ పొలిపుట్ గ్రామస్థులు బడ్నాయక్. ఈశ్వర్ నిలమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ అరుకు ఏపీఆర్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతిచదువుతున్నాడు గత వారం రోజుల క్రితం అకారణంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్ పై భౌతిక దాడి చేశారని, తల శరీరంపై గట్టిగా కొకు దెబ్బలు తగలడంతో స్పృహతప్పి పడిపోవడంతో దానితో విషయం తెలుసుకొన్న తల్లి తండ్రుల పాఠశాలకు వెళ్లి గట్టిగా నిలదీయగా అరుకులో వైద్యం అందించి కొన్ని రోజుల పాటు ఇంటికి పంపించారని, అయిన ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో విశాఖ కేజీహెచ్ లో చేర్చారు. ఆరోగ్యం విషమించి ఈ రోజు మరణించారు. ఆశ్రమ పాఠశాలలో తరచు విద్యార్థులు మరణిస్తున్న ఐటీడీఏ అధికారులు జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. విద్యార్థులు చనిపోతున్న కనీసం విచారణ జరపలేని స్థాయిలో అధికారులు ఉన్నారని, ఆశ్రమల్లో హెల్త్ అసిస్టెంట్ నియమించాలి, హెల్త్ అసిస్టెంట్ లేకపోవడం వలన అనేకమంది విద్యార్థులు చనిపోతున్న ఆశ్రమ పాఠశాలలో సరైనవి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయకపోవడం తరచు చనిపోతున్న పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమన్నారు. ప్రవీణ్ కుమార్ మృతి గల కారణాలు వెంటనే విచారణ జరిపించి వైస్ ప్రిన్సిపాల్ పై తక్షణ చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ్రమ విద్యార్థుల మృతిపై అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంపై భవిష్యత్తులో పెద్ద ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పట్టణంలోని నవిరి కాలనీ వద్ద హెచ్.సి.జి హాస్పిటల్ విశాఖపట్నం వారి సహకారంతో 0 ఐ ఆర్ పి డబ్ల్యు ఏ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్.సి.జి క్యాన్సర్ హాస్పటల్ డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ ఈ స్క్రీనింగ్ టెస్ట్ వల్ల ముందుగానే క్యాన్సర్ గుర్తించడం జరుగుతుందని, క్యాన్సర్ ను నివారించుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని, హెచ్.సి.జిలో అన్ని రకముల క్యాన్సర్లకు ప్రభుత్వ, ప్రైవేటు హెల్త్ కార్డుల పైన ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.సి.జి హాస్పిటల్ సిబ్బంది ఎల్. సురేష్ ఐఆర్పి డబ్ల్యు ఏ సిబ్బంది సత్యనారాయణ, శ్రీరామ్, ఐఆర్ పి డబ్ల్యు ఏ సంస్థ డైరెక్టర్ పిప్రకాష్ పాల్గొన్నారు.

తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్నిగ్రామాల్లో విరివిగా చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెంట సత్యం నాయుడు రౌతు వేణుగోపాల నాయుడులు తెలిపారు. పార్టీ ఆదేశాలమేరకు, ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచనలమేరకు మండలంలోని పెదబాబులి మేజర్ పంచాయతీలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. వంద రూపాయలు చెల్లించి సభ్యత్వాన్ని తీసుకోవడం వలన పలు లాభాలను వివరించారు. పార్టీ కార్యకర్తగా ప్రతీఒక్కరు సభ్యత్వం నమోదును చేసుకోవాలని కోరారు. అన్ని గ్రామాల్లో శతశాతం సభ్యత్వ నమోదు చేసి నియోజక వర్గంలోనే ఎక్కువగా జరిగేలా నాయకులు కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా అన్ని గ్రామాల్లో సభ్యత్వ నమోదు చురుకుగా చేస్తున్నట్లు ఆయా గ్రామాల నాయకులు తెలిపారు. ఎన్నడూలేని రీతిలో ఈ ఏడాది సభ్యత్వ నమోదు మండలంలో జరగడం ఖాయమని వారు మాటల్లో తెలిపారు.

బాణసంచా విక్రయాలు నిబంధనలకు అనుగుణంగా సాగించాలి

విశాలాంధ్ర-గంగవరం : దీపావళిని పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న బాణాసంచా దుకాణదారులు నిబంధనలుపాటిస్తూ బాణసంచా విక్రయాలు సాగించాలని తాసిల్దార్ చిన్నం శ్రీనివాస్ రావు,ఎస్ఐ డి.భూషణం అన్నారు. శనివారం గంగవరంలో దుకాణాలు ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని వారు పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణాల వద్ద ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలని ఎటువంటి ప్రమాదాలు కు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు పాటించాలని దుకాణదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రవి, సర్వేయర్ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

క్రీడా సముదాయానికి 10 ఎకరాలు కేటాయింపు

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన శాప్, వ్యాయామ ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం : జిల్లాలో క్రీడా సముదాయం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ స్థలాన్ని కేటాయించారు. సీతానగరం మండలం జోగింపేటవద్దఉన్న అప్పటి పట్టుపరిశ్రమ ఉండే 10 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సీతానగరం తహసీల్దార్ అల్లువాడ ఉమా మహేశ్వరరావు స్థలాన్ని క్రీడా ప్రాధికార సంస్థకు శనివారం అప్పగించారు. క్రీడా సముదాయం ఏర్పాటుకు స్థలం కేటాయించిన జిల్లా కలెక్టర్ కు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ వేంకటేశ్వర రావు, వ్యాయామ ఉపాధ్యాయులు గాంధీ, శ్రీను తదితరులు పుష్పగుచ్ఛాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో 10 ఎకరాల స్థలాన్ని క్రీడామైదానికి కేటాయించడం పట్ల కలెక్టర్‌కు జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు.

జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎస్ తిరుపతి నాయుడు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లా విద్యాశాఖాధికారిగా ఎస్ తిరుపతినాయుడు శనివారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంతవరకు ఎఫ్ఏసి డీఈవోగా బాధ్యతలు నిర్వహించిన పగడాలమ్మ తిరిగి విజయనగరం డైట్ ప్రిన్సిపాల్ గా వెళ్ళారు. తిరుపత నాయుడు కూడా విజయనగరం డైట్ లెక్చరర్‌గా పనిచేయగా, ఆయనకు ఎఫ్ఏసి డీఈవోగా రాష్ట్ర స్కూల్ విద్యాశాఖ కమిషనర్ నియమించిన సంగతి తెలిసిందే. కొత్తగా బాధ్యతలు చేపట్టిన తిరుపతి నాయుడును జిల్లాలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది,ఎంఈఓలు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ సంఘాల బాధ్యులు, స్కూల్ అసిస్టెంట్లు, ఉపాధ్యాయులు, పలువురు కలిసి అభినందనలు తెలియజేశారు.

గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల కుటింభీకులకు నివాస భవనాలు నిర్మించడం హర్షణీయం

విశాలాంధ్ర-అనంతగిరి : క్షత్రియ పరిషత్ చొరవతో నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు శ్రీయుతులు గాం గంటందొర మరియు గాం మల్లుదొరల కుటుంభాలకు చెందిన (11 మంది సభ్యులకు) వారికి గృహాలు నిర్మించి అందజేయడం చాలా సంతోషకరమైన విషయమని రామలక్ష్మి గదుతూరి, కార్యవర్గ సభ్యురాలు, భారతీయ ఆదివాసుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ అన్నారు. పత్రికలతో మాట్లాడుతూ నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ యాజమాన్యానికి గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు కుటింభీకులు మరియు గిరిజన ప్రజలందరి తరపున ధన్యవాదాలు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఈ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలాలే అని ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మన్యం పితూరీగా ప్రసిద్ధి చెందిన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర్య కోసం అమరులైన గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల కుటింభీకులను గుర్తించి పేదరికంలో ఉన్న వారందరినీ అన్నిరకాలుగా ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నానని రామలక్ష్మి గదుతూరి, కార్యవర్గసభ్యులు, భారతీయ ఆదివాసుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ తెలిపారు.

గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

అరకు గృహ నిర్మాణ శాఖ డిఈ రాజుబాబు

విశాలాంధ్ర-అరకులోయ : ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం గృహ నిర్మాణం పనులు వేగంగా చేయాలని అరకు గృహ నిర్మాణ శాఖ డిఈ రాజుబాబు.ఏఈ.కాంతి లబ్దిదారులకు పిలుపు నిచ్చారు. అరకులోయ మండలంలోని లోతేరు పంచాయతీలో పెదవలస, బొరకలువలస, మంజుగూడ వివిధ గ్రామంలో శనివారం అరకు డివిజన్ గృహ నిర్మాణం డి ఈ. రాజుబాబు. అరకులోయ ఏఈ శెట్టి కాంతి గ్రామంలో సందర్శించి లబ్దిదారులకు గృహ నిర్మాణం వేగవంతం చేయాలని చెప్పారు.గృహ నిర్మాణ శాఖ డిఈ రాజుబాబు గృహ నిర్మాణం లబ్దిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిల్లులు వచ్చిన ప్రతి ఒక్క లబ్దిదారులు గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని వారు తెలిపారు.ప్రధాన మంత్రి జన్మన్ యోజన పథకం కింద లోతేరు పంచాయితీలో 447 గృహాలు మంజూరయ్యాయని తెలిపారు.నిరుపేద గిరిజనులకు ప్రభుత్వం ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం ప్రవేశపెట్టిందని,ఒక గృహ నిర్మాణానికి 2లక్ష 39 వేల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని, గృహ నిర్మాణం చేపట్టిన మొదటి వారం రోజుల్లోనే బిల్లులు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మంజూరైన ప్రతి ఒక లబ్ధిదారులు నూతన గృహ నిర్మాణాలు ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పి వి టి జి లకు ప్రభుత్వం ప్రధానమంత్రి జన్మన్ యోజన పథకం గృహ నిర్మాణాలు మంజూరు చేస్తుందని, మంజూరైన గృహాలకు నిర్మాణం అవకాశాలను ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ససివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్యాంసుందర్, లోతేరుపంచాయితీ సూపర్ సర్పంచ్ శ్రీరాములు,సూపర్ ఎంపిటిసి కిల్లో నోబో, టిడిపి సీనియర్ నాయకులు కూన రమేష్ గ్రామస్తులు ,గృహ నిర్మాణ వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

బొంగిజా రహదారికి నిదులు మంజూరు చేయాలి : ఎంపీపీ

విశాలాంధ్ర అనంతగిరి : మండలంలో అత్యంత మారుమూల ప్రాంతాల నుంచి మండల కేంద్రాన్ని కలిపేటటువంటి ఛీడి వలస-బొంగిజా రహదారిని తారు రోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ శెట్టి నీలవేణి డిమాండ్ చేశారు.స్థానిక లుంగపర్తి సర్పంచ్ సన్యాసిరావు, స్థానికులతో కలిసి ఆమె శనివారం బొంగిజా రహదారిని పరిశీలించారు. శివారు ప్రాంతం లో ఉన్న కివర్ల పంచాయతీ మండలానికి సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో దేవరపల్లి, వేపాడా,ఎస్.కోట మండలాలు దాటుకుంటూ అనంతగిరి చేరుకోవాల్సి వస్తుందని, అదే చీడివలస బొంగిజా రహదారి పూర్తి అయితే కేవలం 35 కిలోమీటర్ల లోపే అనంతగిరి మండల కేంద్రానికి చేరుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. అటువంటి ప్రతిష్టాత్మకమైన రహదారిని గత ప్రభుత్వ హయాంలో సుమారు మూడు కోట్ల వ్యయంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల దాటి పోతున్న ఈ రహదారి నిర్మా ణానికి నోచుకోలేదని, గత ప్రభుత్వం ఆవశ్యకత గుర్తించి నిదులు మంజూరు చేసిందని గుర్తు చేసారు. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డు కోతకు గురి అవుతుందని అందువల్ల రాజకీయాలను పక్కనపెట్టి తారు రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.అనంతరం ఆమె లుంగ పర్తి పంచాయతీ ఎగువ వట్టి,చీడివలస, కుంబర్తి గ్రామాల్లో పర్యటించి అక్కడ అంగన్వాడీ కేంద్రాలు,పాఠశాల పనితీరును పరిశీలించారు. సమస్యలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆమెతోపాటుసర్పంచ్ సన్యాసిరావు మాస్సి ప్రతినిధి బాలరాజు,పాస్టర్ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం-విజయవాడ బస్సు ప్రారంభం

విశాలాంధ్ర-కూనవరం : చాలా సంవత్సరాల తర్వాత కూనవరం నుంచి నేరుగా విజయవాడకు విజయవాడ డిపో వారు డీలక్స్ సర్వీస్‌ను పునరుద్ధరించారు.

ఈ బస్సు విజయవాడలో రాత్రి 10 గంటల 15 నిమిషాలకు బయలుదేరి భద్రాచలం తెల్లవారుజామున మూడు గంటలకు చేరుతుంది.

అక్కడ నుంచి కూనవరం నాలుగు గంటలకి చేరుకొని చింతూరు మీదుగా కుంట వెళుతుంది. తిరిగి రాత్రి 7:30 గంటలకి కుంట నుంచి బయలుదేరి 8:30 కి కూనవరం మీదుగా విజయవాడ వెళుతుంది. ప్రయాణికులు గమనించి ఈ సర్వీసును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆర్టీసీ వారు విజ్ఞప్తి చేశారు.

సమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి చేద్దాం

జిల్లాలో అధికారుల కృషి అభినందనీయం
జిల్లాలో విద్య, వైద్య, సాగునీరు, త్రాగునీరు, రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ
సాలూరు వంద పడకల ఆసుపత్రికి నాలుగు కోట్ల విడుదల
డోలీల ద్వారా గర్భిణీలు, రోగుల విధానానికి స్వస్తి
కుంకి ఏనుగులను రప్పించేందుకు అధికారులకు శిక్షణ
సమీక్ష సమావేశంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం : చింతలేని చిన్న జిల్లాను జిల్లాలో అధికారుల, ప్రజాప్రతినిధులసమిష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్దామని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమం మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జిల్లా అధికారులకు పిలుపునిచ్చారు. శనివారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించడంతోపాటు విలేకరుల సమావేశాన్ని ఆమె నిర్వహించారు.పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన ప్రాంతమని, అధికశాతం గిరిజనులుండే ఈప్రాంతాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సంకల్పించినట్టు చెప్పారు. అందులో భాగంగా ఐటిడిఏలను పునరుద్ధరించి, తద్వారా గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఐటిడిఏకు ఒక ఐఏఎస్ అధికారిని నియమించినట్టు ఆమె తెలిపారు. ప్రభుత్వ సంకల్పం మేరకు జిల్లా నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జిల్లా అధికారులు చేస్తున్న కృషిని ఆమె అభినందనలు తెలిపారు. మన్యం జిల్లాలో ప్రభుత్వం విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, సాగునీరు వంటి పలు అంశాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో ప్రాధాన్యత అంశాలు ఉండాలనేది ప్రభుత్వ ధ్యేయమని, అప్పుడే రాష్ట్ర సస్యశ్యామలంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. గత రెండేళ్లుగా జిల్లాలో 10వ తరగతి ఉత్తీర్ణతలో రాష్టంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, ఈ ఏడాది కూడా అదేబాటలో నడవాలని ఆమె ఆకాంక్షించారు. ఐఐటి, ఎన్ఐటి ఎంబిబిఎస్ లో జిల్లా విద్యార్థులు ఉండాలనేది తన తపనఅని, ఆ దిశగా విద్యలో పలుమార్పులు రావాలని ఆమె పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో జిల్లాలో 129 పాఠశాలలు మూతపడ్డాయని, వాటిపై సమగ్రమైన సర్వేచేసి అవసరమైన వాటిన పునఃప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించాలని ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో పాఠశాలలను తెరవేందుకు కృషిచేస్తామని, పాఠశాలలన్నీ సమయపాలని పాటించాలని తెలిపారు. గతంలో వసతి గృహాల విద్యార్థులకు కాస్మోటిక్స్ ఛార్జీలను తల్లి ఖాతాలో జమచేయడం జరిగేదని, ఈ ప్రభుత్వంలో జీసిసి ద్వారా నేరుగా విద్యార్థులకు కాస్మోటిక్స్ సామాగ్రిని స్వయంగా అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల దుస్తులకు ఉతికేందుకు ప్రతీ పాఠశాలలో ఒక దోభీని ఏర్పాటుచేయనున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, అందుకోసం మెనూ చార్జీలను కూడా పెంపుదల చేయనున్నట్లు ఆమె వివరించారు. విద్యా విధానంలో సరికొత్త మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా వసతి గృహ విద్యార్థులకు రూ. 10కోట్లతో బెడ్ షీట్, దుప్పటి, కంచం, గిన్నె, ట్రంక్ పెట్టె మొదలైన వాటిని పంపిణీచేసినట్టు చెప్పారు. నవంబర్ 14న ప్రతి పాఠశాలలో పండగ వాతావరణంలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతీ 10 మంది విద్యార్థులకు ఒక టాయిలెట్ వుండాలని, వాటిని దృష్టిలో ఉంచుకొని టాయిలెట్లు లేని పాఠశాలలను గుర్తించి నిర్మించాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రతి ప్రాథమిక ఆరోగ్యా కేంద్రానికి తప్పనిసరిగా వైద్యులు ఉండాలని, లేనిలోట వైద్యులను సర్దుబాటు చేయాలని కలెక్టరును ఆమె కోరారు ప్రభుత్వ ఆసుపత్రిల్లో వైద్యులతో పాటు మందులు కూడా అందుబాటులో ఉండాలని, రోగులు బయటకు వెళ్ళి మందులు కొనుగోలు చేయరాదని వైద్యులకు ఆమె స్పష్టం చేశారు. జిల్లాలో రక్తహీనత లోపం ఉన్నవారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున, రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టాలని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అవసరమైన ఎస్.సి.ఎం ఇంజక్షన్ అందుబాటులో ఉంచుకోవాలని, వాటికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజురుచేసేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. సాలూరులో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ఇటీవలే ప్రభుత్వం రూ.4 కోట్ల నిధులను మంజూరుచేసిందని, మిగిలిన పనులను వచ్చేఏడాది మార్చినాటికి పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయనున్నట్లు వివరించారు కురుపాంలోని ఆసుపత్రికి రూ. 40 లక్షలను ప్రభుత్వం మంజూరుచేసిందని, సంక్రాంతినాటికి నిర్మాణం పూర్తిచేసుకొని ప్రారంభానికి సిద్ధం కాగలదని ఆమె ఆశాభావం వ్యక్తం చేసారు. జిల్లా కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను కోరడం జరిగిందని, త్వరలో మంజూరు కాగలదని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లాలోని ప్రతీ గ్రామంలో తాగునీటిని అందించాలని, అందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికి 85శాతంపూర్తిగాను,5 శాతం పాక్షికంగానూ గ్రామాల్లో తాగునీటిని అందిస్తున్నారని, మిగిలిన 10శాతం రామన్న 30రోజుల్లో పూర్తిచేయాలని అదేశించారు. ట్యాంకుల అనుసంధానంతో జిల్లాలో సాగునీటి సమస్య లేకుండా చేయాలని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ ఇంటినీరును ఆమె ఆదేశించారు. జిల్లాలో 3 లక్షలఎకరాల్లో పంట భూములుండగా, వాటిలో 2 లక్షలఎకరాలకు సాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. తోటపల్లి జలాశయం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా కురుపాం నియోజకవర్గంలోని పంట భూములతో పాటు మిగిలిన భూములకు కూడా సాగునీటిని అందిచేదుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇంటినీరును ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ జైకా నిధులతో గతంలో పనులు ప్రారంభించి నిలిచిపోయిన పనులను మరలా ప్రారంభించాలని, దీనిపై చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలను ప్రశాంతంగానిర్వహించాలని తెలిపారు. మన్యం జిల్లాలో 2,748 గ్రామాలకు రహదారి సౌకర్యంలేదని, తొలిదశలో 549 గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని అన్నారు. దశలవారీగా మిగిలిన పనులను పూర్తిచేయాలని ఆమె పేర్కొన్నారు. గ్రామసభల్లో తీర్మానించిన అన్ని పనులను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని అన్నారు. మన్యం జిల్లాలో ఏనుగులు సమస్యను శాశ్వతముగా పరిష్కరించేందుకు కుంకీ ఏనుగులను రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని ఏనుగుల సమస్యను పరిష్కరించాలని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతి పంచాయతీలో బాలవిహార్, యువ కేంద్రాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని 2,064 అంగన్వాడీ కేంద్రాలకు గాను 469 కేంద్రాల్లో టాయిలెట్స్ సదుపాయం లేదని, వాటికి టాయిలెట్స్ సదుపాయం, నీటి సదుపాయం కల్పించాలన్నారు. సొంత అంగన్వాడీ భవన నిర్మాణాల కోసం 5 సెంట్ల స్థలాన్ని విఆర్ఓల ద్వారా సేకరించాలని జిల్లా రెవిన్యూ అధికారిని ఆదేశించారు. పేదల కోసం ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్లు ప్రతీ మండలంలో ఏర్పాటుచేయాలని, సీతంపేట ఐటిడిఏ ఎదురుగా ఒక అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేయాలని తెలిపారు. అన్నా క్యాంటీన్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సమకూర్చాలన్నారు. డ్రోన్ సహాయంతో రహదారులు, ఆసుపత్రులు, భారీ వర్షాల సమయంలో జరిగిన నష్టాలను గుర్తించి, వాటికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను కోరారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులు సక్రమంగా లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు రోగులను డోలీల సహాయంతో ఆసుపత్రులకు తీసుకొచ్చే విధానానికి స్వస్తి పలికేందుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి రహదారుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఐటీడీఏ పరిధిలో ఐదు ఫీడర్ అంబులెన్స్ వాహనాలు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. సమీక్ష సమావేశానికి ముందు కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ జిల్లా ప్రగతిని, చేపట్టబోయే కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈసమావేశంలో కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశుతోశ్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి జి.కేశవ నాయుడు, ఐసీడీఎస్ పీడీ ఎం అండ్ రాణి, డ్వామా పిడి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి రామచంద్ర రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల విజయనగరం జిల్లాలోని గుర్లలో డయేరియా బాధితులు పరామర్శకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శకు వచ్చారా, రాజకీయానికి వచ్చారా అని ప్రశ్నించారు. తల్లిని, చెల్లిని కోర్టులో పెట్టే జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనకు చెందిన 11 మంది ఎమ్మెల్యేలు కూడా నేడు బయట తిరగలేకపోతున్నారని, ప్రజలకు కూడా ముఖంచూపు లేకపోతున్నారని తెలిపారు. ఇటీవల జగన్ తన చెల్లికి, తల్లికి ప్రకటించిన ఆస్తితో ఆయన గూర్చి అందరికీ స్పష్టంగా తెలిసిందన్నారు. అందరినీ అక్కాచెల్లెళ్లు అన్ని సంబోధించే జగన్ సొంత చెల్లి సమస్యనే తీర్చుకోలేని స్థాయిలో ఉన్నారన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కుదేలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

మన్య ప్రాంతంపై పాలకులు, ఉన్నతాధికారులకు చిన్నచూపేలా..

ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : గిరిజనులన్నా, వారి ప్రాణాలన్నా, ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, ఆప్రభుత్వంలో పనిచేస్తున్న ఉన్నతాధికారులకు చిన్నచూపు అని చింతపల్లి ఎంపీపీ కోరాబు అనుష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్యలు అన్నారు. గురువారం ఉమ్మడి విశాఖలో పర్యటించిన వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మన్యప్రాంత పర్యటనకు రావాలని, మన్య ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. అనంతరం నిర్వహించిన ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని, అధికారులను ఉద్దేశించి మన్య ప్రాంత సమస్యలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిజానిజాలు తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిస్తే నష్టపోయిన మన్యవాసులకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగేదని అధికారులను ప్రశ్నించడం జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మన్య ప్రాంతాభివృద్ధి, గిరిజనుల సంక్షేమం, గిరిజనుల ప్రాణాలపై చిన్నచూపు చూస్తుందని, సవతి ప్రేమ ప్రదర్శిస్తుందని ఆరోపించారు. ప్రమాదవశాత్తు మైదాన ప్రాంతాలలో మరణించిన గిరిజనేతరుల ప్రాణాలకు కోట్లలోనూ, మన్య ప్రాంతంలో విపత్తుల కారణంగా మరణించిన గిరిజనుల ప్రాణాలకు లక్షల్లోనూ ఈ ప్రభుత్వం విలువ కట్టడాన్ని ఈ సందర్భంగా వారు తప్పుపట్టారు. ప్రతి ఒక్కరి ప్రాణం విలువ ఒకటేనని ప్రభుత్వం గుర్తించాలన్నారు. అందరికీ సమానంగా నష్టపరిహారం ప్రకటించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అల్పపీడన ప్రభావంతో నష్టం సంభవిస్తే అమరావతిలో పాలకులు, అధికారులు నిర్విరామంగా శ్రమించారని, అదే విపత్తు మన్య ప్రాంతంలో సంభవించి ఒక మహిళ మరణించడం సహా అనేక గ్రామాలలో గిరిజనులు నిరాశ్రయులు అయితే పాలకులు, ఉన్నతాధికారులు ఆ వైపు తొంగి చూసిన పరిస్థితులు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జీకే వీధి మండలంలో చట్రాయిపల్లి, మాదిమల్లు, మూలగరువు గ్రామాలలో అల్పపీడన పభావంతో కలిగిన విపత్తును వైకాపా ప్రజా ప్రతినిధులు అంతా పార్టీ శ్రేణులతో కలిసి కాలినడకన వెళ్లి సమస్యలు తెలుసుకోవడంతో పాటు తామున్నామంటూ బాధితులకు భరోసా కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా బాధితులకు అవసరమైన నిత్యవసర సరుకులు వంట సామాగ్రి, దుస్తులు సమకూర్చడం జరిగిందన్నారు. పాలకులు మాత్రం విపత్తు జరిగిన ప్రదేశాలకు వెళ్లకుండా ప్రకటనలు గుప్పించి మన్య ప్రాంతంపై సవతి ప్రేమను ప్రదర్శించారని వారు ఆరోపించారు. జీకే వీధి నుంచి సీలేరు వరకు ప్రధాన రహదారి నిర్మాణానికి వారం రోజుల్లోనే నిధులు మంజూరు చేస్తామని ప్రకటించిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి హామీ నేటికీ నెరవేరక పోవడానికి ఈ సందర్భంగా వారు తప్పుపట్టారు. వెంటనే ఆ హామీని నెరవేర్చడంతో పాటు మన్య ప్రాంతంలో గృహాలు కోల్పోయి నిరాశ్రయులైన బాధితులకు గృహాలు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

పార్టీకి వీడినంత మాత్రాన వైసిపికి నష్టం లేదు

విశాలాంధ్ర-జీకే వీధి : వైసిపి పార్టీలో ఉంటూ పదవులు పొంది ఒకరిద్దరు నాయకులు వైసిపి పార్టీ కి వీడి జనసేన పార్టీ లో చేరినంతన మాత్రాన వైసిపి పార్టీకి నష్టం లేదని వైసిపి పార్టీ క్యాడర్ అంతా పార్టీ పక్షునే ఉన్నారని వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీలో పదవులు పొంది ఈరోజు జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటన చేయడం విడ్డూరంగా ఉందని సొంత ప్రయోజనం కోసమే వైసిపి పార్టీని వీడి జనసేన పార్టీలో చేరారన్నారు. వైసిపి పార్టీ వలన గుర్తింపు పదవులు అనుభవించి అలాంటి వైసిపి పార్టీని వీడి పార్టీ ఏదో అన్యాయం చేసినట్టు మాట్లాడడం తగదున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, జిల్లా కల్చరల్ విభాగం వైస్ ప్రెసిడెంట్ వంతల చంటిబాబు, మండల మాజీ వ్యవసాయ సలహా మండలి సభ్యులు పాతులు లక్ష్మణరావు, కంకిపాటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

సేవ మిత్రలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- డిమాండ్లు పరిష్కరించకపోతే ఈ నెల 29న విధులు బహిష్కరిస్తాం
- ఎన్టీఆర్ వైద్య సేవ మిత్రలు సంఘం నాయకులు రమణ, సౌజన్య, మల్లేశ్వరరావు సాంబశివరావు డిమాండ్

విశాలాంధ్ర-చింతపల్లి : సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వైద్య మిత్ర ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగ సంఘం చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఎన్టీఆర్ వైద్య మిత్ర లు లువ్వాబు రమణ, పాంగి మల్లేశ్వరరావు, చెర్రీకి సాంబశివరావు, వసకదుగుల సౌజన్య లు అన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై నల్ల బ్యాడ్జీలు ధరించి స్థానిక ఆసుపత్రి ఆవరణంలో శనివారం వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన 17 ఏళ్ల నుంచి గతంలో గ్రామాలలో సందర్శించి ఎన్టీఆర్ వైద్య సేవ మిత్ర ద్వారా మారుమూల గిరి గ్రామాల ప్రజలకు సేవ చేయడం జరిగిందని, విధులు నిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఎన్టీఆర్ వైద్య సేవ మిత్రలు మృతిచెందితే ఆ కుటుంబాలను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవలసిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం తమ సంఘంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 29న విధులు బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు.

ఉపాధి హామీ పథకం పనులు చట్టబద్ధంగా అమలు జరగాలి

విశాలాంధ్ర-బలిజిపేట : అన్ని రకాల ఉపాధి హామీ పనులు కూడా 2005 ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో జరగాలని చట్టం చెబుతుండగా కూటమి ప్రభుత్వం మాత్రం దానికి విరుద్ధంగా వెండర్ల విధానం ద్వారా పనులు చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిని రద్దుచేసి సర్పంచుల ఆధ్వర్యంలో జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని సర్పంచులు ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. శనివారం నాడు వారంతా కలిసికట్టుగా ఎంపీడీవో విజయలక్ష్మి కి వినతి పత్రాన్ని అందజేశారు.గ్రామపంచాయతీ సర్పంచులను కాదని వెండర్ల ద్వారా ఉపాధి హామీ పనులను చేపట్టి నేరుగా వారికి బిల్లులు చెల్లించి భారీ దోపిడీకి కూటమి ప్రభుత్వం పెద్ద పథక రచన చేసినట్లు వారు తెలిపారు.ఆగస్టు 14న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించి రికార్డు సృష్టించామని గొప్పలు చెప్పుకున్న ఆయన అదే ఉపాధిహామీపనులలో సర్పంచుల హక్కులను కాలరాస్తూ సర్పంచులును నిర్వీర్యం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామ ప్రజల ద్వారా ఎన్నుకోబడిన గ్రామ పంచాయతీ సర్పంచుల ద్వారానే ఉపాధి హామీ పనులను చేపట్టి వారి ద్వారానే నగదుచెల్లింపులు కూడా జరిగేలా చూడాలని సర్పంచులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి,జడ్పిటిసి అలజంగి రవికుమార్ తోపాటు మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

28న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-బలిజిపేట : సోమవారం నాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుడివాడ నాగమణి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలతోపాటు సర్పంచులు తదితరులు పాల్గొనాలని కోరారు.

టిడిపి సభ్యత్వం తీసుకో... నీ భవిష్యత్తుకు భరోసా కల్పించుకో...

- పాడేరు తెదేపా ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి
- పాడేరులో తెదేపా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆర్భాటంగా ప్రారంభించిన తెదేపా జిల్లా నాయకులు

విశాలాంధ్ర-పాడేరు : తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకో-నీ భవిష్యత్తుకు భరోసా కల్పించుకో అని పాడేరు తెదేపా ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు.శనివారం రాష్ట్రవ్యాప్తంగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జాతీయ కార్యదర్శి నారా లోకేష్, తెదేపా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా తెదేపా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గం తెదేపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. దీనికి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరకు పార్లమెంట్ ఇంచార్జీ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు జిల్లాకు సంబంధించిన రాష్ట్ర నాయకులు బొర్రా నాగరాజు, ఎం వి వి ఎస్ ప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఇంచార్జ్ కిడారి శ్రావణ్ కుమార్, పాడేరు నియోజకవర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వర్ లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించుకోవాలని అన్నారు. రూ 100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న వారికి గతంలో రూ రెండు లక్షలు గా ఉన్న ప్రమాద భీమను ఇప్పుడు రూ ఐదు లక్షలకు పెంచారని, రూ లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం తెలుగుదేశం పార్టీ అందిస్తుందని, సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంతక్రియలకు రూ 10,000 అందించి కార్యకర్తల కుటుంబాలకు విద్యా, వైద్యం,ఉపాధి కోసం పార్టీ సాయం అందించి వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్క క్లస్టర్ ఇంచార్జీలు,యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, నియోజకవర్గ ముఖ్య నేతలు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, అందరూ సమన్వయంతో పనిచేసి అత్యధిక సంఖ్యలో ప్రజలను చైతన్యపరిచి తెదేపా సభ్యత్వం నమోదు చేయించాలని, చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని వారన్నారు. పార్టీ సభ్యత్వంతో పాటు పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని,పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి నాయకత్వంలో నాయకులు కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలని అరకు పార్లమెంట్ ఇంచార్జీ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, అరుకు పార్లమెంట్ నాయకులు, పాడేరు నియోజకవర్గం 5 మండలాల మండల అధ్యక్షులు, కార్యదర్శులు క్లస్టర్ యూనిట్ బూత్ కమిటీలు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-గంగవరం : మండలంలో ఎక్కువ శాతం సభ్యత్వాలను చేర్పించేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలని తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు పాము అర్జున్ కోరారు. గంగవరంలో సభ్యత్వాలు నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మొల్లేరు మాజీ సర్పంచ్ సింహాద్రి రాంబాబు, మాజీ కోఆప్షన్ సభ్యుడు కొమ్మన. చిన్నారావు, మాజీ సర్పంచ్ పామర్తి వీరబాబు, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియ్యమ్మ, కుంజం సత్యవేణి, కలవపల్లి రాంబాబు, సంధ్య, కె.కృష్ణ, కెల్లా సాగర్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం నమోదు ప్రారంభం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభిన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం రాజవొమ్మంగి ఆర్%ఆ%బి అదితి గృహంలో మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభ మయ్యింది,ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి మండలం దూసరి గ్రామానికి చెందిన కసిరెడ్డి విష్ణు అనే రైతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా వీడియో కాల్ చేసి మాట్లాడారు, రైతు క్షేమ సమాచారం అడిగి పార్టీ సభ్యత్వం కోసం ఫోన్లో వివరించారు, అనంతరం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మిరియాల శిరిశదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని,తమ చుట్టుపక్కల వారికి తెలియజేయాలని,100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల బీమా పొందవచ్చని ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు మఠం భాస్కర్,నియోజకవర్గ పరిశీలకుడు చెల్లు బోయిన శ్రీనివాసు,పార్టీ నాయకులు దంతులూరి శివాజీ,ముప్పన కేశవ్,సావిత్రి, కార్యకర్తలు పాల్గొన్నారు.

37

గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహనరావు

విశాలాంధ్ర-బెలగాం : వైద్యారోగ్యశాఖ నిర్దేశించిన జాతీయ నాణ్యతా ప్రమాణాలను (ఎన్.క్యూ.ఎ.ఎస్) పాటిస్తూ హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డా. పి.ఎల్ రఘుకుమార్ అన్నారు. జిల్లా ఆరోగ్య శాఖ కార్యాలయంలో కమ్యూనిటీ హెల్త్ అధికారులకు (ఎంఎల్ హెచ్ పి) శనివారం నిర్వహించిన సమావేశంలో వారు పలు సూచనలు చేసారు. ప్రతీ రోజు వెల్నెస్ కేంద్రాలలో విధిగా ఓపి నిర్వహించాలని రోగులకు అవసరమైన పరీక్షలు అక్కడే చేపట్టి, ఆరోగ్య వివరాలు రికార్డులో నమోదు తప్పక చేయాలని ఆదేశించారు. ప్రతీ ఆరోగ్య కార్యక్రమానికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వైద్య పరికరాల పని తీరు పరిశీలించారు.మందుల యొక్క ఎక్సపైరీ కాలపరిమితిపై దృష్టిపెట్టాలన్నారు. వెల్నెస్ కేంద్రం లోపల బయట కూడా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నాణ్యతా ప్రమాణాలను (ఎన్.క్యూ.ఎ.ఎస్) అమలు చేసే దిశగా కృషి చేయాలన్నారు. ప్రతీ వెల్నెస్ కేంద్రానికి సంబంధించి యూజర్ ఐడి,పాస్ వర్డ్ ద్వారా ఎన్.క్యూ.ఎ.ఎస్ వివరాలు నమోదు పై సిహెచ్ఓలకు వైద్యాధికారులు (టిఓటి) శిక్షణను ఇచ్చారు. ప్రతీ వారం గ్రామాల్లో త్రాగు నీటి స్వచ్ఛతా పరీక్షలు తూ.చ తప్పకుండా జరిపి బయలాజికల్ కంటమినేషన్ గుర్తిస్తే తప్పక తెలియజేయాలన్నారు. అదే విధంగా ప్రతీ వారం డ్రైడే కార్యక్రమం చేపట్టాలన్నారు. అతిసారం, టైఫాయిడ్, డెంగ్యూ మలేరియా తదితర సీజనల్ వ్యాదులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. హైరిస్క్ గర్భిణీలు సుఖప్రసవం అయ్యేవరకు వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, రక్తహీనత నివారణకు కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కౌశిక్, కమల్ నాథ్, నిహారిక, డిఎస్ఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లిలో సిసి రోడ్డును ప్రారంభించిన సర్పంచ్, ఎంపీపీలు

విశాలాంధ్ర- జీకే విధి : గూడెం కొత్త వీధి మండలం మొండిగడ్డ పంచాయతీ పరిధి కొండపల్లి గ్రామంలో, పంచాయతీ నిధుల తో 106 మీటర్ల సిసి రోడ్డును, స్థానిక సర్పంచ్ అడప ప్రియాంక, ఎంపీపీ బోయని కుమారి ఆధ్వర్యంలో, శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో మట్టి వీధి రహదారులను, పంచాయతీ నిధుల ద్వారా సిసి రోడ్లుగా ప్రారంభించడం జరుగుతుందని ఆమె అన్నారు. సిసి రోడ్డు నిర్మాణం పనులు వలన రహదారి కష్టాలు తీరాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గబులంగి హరిబాబు, పంచాయతీ కార్యదర్శి కె.పూర్ణచంద్రరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోహర్, కూటమి నాయకులు, లక్ష్మయ్య రాజారావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం

విశాలాంధ్ర-గంగవరం : మండల పరిషత్ అభివృద్ధి అధికారి పీజీ రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిషత్ సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పిచ్చి మొక్కలను సిబ్బంది సచివాలయ సిబ్బంది శ్రమదానంతో తొలగించారు.. అలాగే ప్రభుత్వ కార్యాల ఆవరణలో వివిధ రకాల మొక్కలు నాటడానికి ప్రణాళిక చేస్తున్నట్లు ఎంపీడీవో పీజీ రామకృష్ణ తెలిపారు ఈ శ్రమదాన కార్యక్రమంలో పిఓపిఆర్డి నరసింహారావు, మండల పరిషత్ పర్యవేక్షకులు సిద్దేశ్వర రావు, గ్రామ సచివాలయ కార్యదర్శి కృష్ణ, సచివాలయ సిబ్బంది, మండల సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సిడిపిఓ తనిఖీ

విశాలాంధ్ర-గంగవరం : పాత రామవరం, పెద్ద గార్లపాడు అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి గ్రామస్తులకు గంజాయి మత్తు పదార్థం గురించి దానివల్ల కలిగే నష్టాలు గురించి అవగాహన కల్పించారు.యువత గంజాయి తీసుకోవడం వల్ల ఏ విధంగా నష్టపోతున్నారో వివరించారు. బాల్య వివాహాలు, పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫుడ్ స్టాక్స్, రికార్డ్స్ పరిశీలించారు. గర్భిణీ గృహసందర్శన చేసి ఆమెకు సూచనలు, సలహాలు ఇచ్చారు.

కాలినడకన శబరిమల వెళ్తున్న వారికి సపర్యలు

విశాలాంధ్ర-కురుపాం: ఒరిస్సా గుణుపూరు అయ్యప్పస్వామి సన్నిదానం నుంచి కేరళ శబరిమల కాలినడకన వెళ్తున్న ముగ్గురు అయ్యప్పస్వామిలకు కురుపాం ధర్మశాస్త్ర సన్నదానంకి చెందిన అయ్యప్పస్వామి లు సపర్యలు చేసి వారికి అవసరమైన మంచి నీరు ,ఆహారం అందజేసారు. వారి నడక యాత్ర జయప్రదం కావాలని కె.గౌరీశంకర్, బెవర శివ, సాయి, హేమంత్, మన్మథ స్వాములు కోరారు.